# వేమన మంత్రాలు

## వసుంధర



# వేమన మంత్రాలు

## వసుంధర

చిత్రకారుడు

**కరుణాకర్**

ప్రచురణ

**కావ్య పబ్లిషింగ్ హౌస్**

12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,

ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,

గోకుల్‌నగర్, తార్నాక,

సికింద్రాబాద్ - 500 017.

ఫోన్ : 9866559867

email : kavyaph11@gmail.com

మొదటి ముద్రణ : డిసెంబరు, 2011

ముద్రణ

చరిత ఇంప్రెషన్స్

హైదరాబాద్ - 500 020.

*వెల రూ. 50/-*

కావ్య పబ్లిషింగ్ హౌస్



# అద్దంలో కొండ

అనగనగా సిద్ధపురమనే ఊళ్లో వాణిదాసు అనే మహాపండితుడు. ఆయనకి నయుడు, వినయుడు అని ఇద్దరు కొడుకులు. వాళ్లు అమిత గారాబంగా పెరిగారు. తండ్రి పోరగా పోరగా వ్రాయడం చదవడం నేర్చుకున్నారు. కానీ ఎక్కువ సమయం ఆటపాటలతోనే గడిపేవారు. పెద్దలిచ్చిన ఆస్తి ఉంది కాబట్టి తిండికి లోటులేదు. వాణిదాసు కొడుకులని అంతా వాళ్లని ఆయనతో సమంగా గౌరవించేవారు. దాంతో నయ వినయులకి చదువు అవసరం తెలియలేదు.

నయ వినయులకి పదిహేనేళ్లప్పుడు తల్లి చనిపోయింది. వాణిదాసు వాణి అనే యువతిని మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. సవతితల్లి వాణికి నయ వినయులంటే కిట్టేది కాదు. వాళ్లకి సరిగ్గా తిండి పెట్టేది కాదు. చీటికీమాటికీ తిట్టేది. ఏదో వంకన కొట్టేది కూడా. ఎప్పుడైనా వాణిదాసు మందలిస్తే, “పిల్లలిలా ఉంటే తల్లిని నాకు చెడ్డ పేరు. వాళ్లని బాగుచెయ్యనిచ్చారా సరేసరి. లేదా నేను పుట్టింటికి వెళ్లిపోతాను” అనేది. వాణిదాసు భార్యనేమీ అనలేక పిల్లల్ని దగ్గిరగా పిలిచి, “మనమీ ఇంట్లో శాంతిగా ఉండాలంటే మీరామెను మంచి చేసుకోండి” అని హితవు చెప్పాడు.

తండ్రి పేరుకు తగ్గట్లే వాణిదాసు అయ్యాడనుకున్నారు పిల్లలు. ఆమెతో సద్దుకుపోవడానికి నాలుగేళ్లు ప్రయత్నించారు. ఈలోగా వాణికి ఓ కొడుకు, కూతురు పుట్టారు. ఇక వాళ్ల సమయమంతా ఆ పిల్లల సేవలకే సరిపోతోంది. తండ్రికి చెప్పుకుంటే ఎప్పటిలాగే సద్దుకు పొమ్మన్నాడాయన. అప్పుడు వాళ్లు బాధగా, “ఊరంతా గౌరవించే మహాపండితుడివి. ఓ మామూలు ఆడదాన్ని అదుపు చెయ్యలేవా?” అన్నారు. ఆయన నవ్వి, “దీనికి మహాకవి వేమన ఏమన్నాడో తెలుసా? కొండ ఎంత పెద్దదైనా చిన్న అద్దంలో మొత్తం అంతా సద్దుకుపోతుందని. వాణి అద్దం. నేను కొండ. నేనా వేమన మంత్రాన్నే అనుసరిస్తున్నా” అంటూ ఈ కింది పద్యం చదివాడు.

**అనువుగాని చోట నధికులమనరాదు**
**కొంచెముండుటెల్ల గొదువ గాదు**
**కొండ యద్దమందు గొంచమైయుండదా**
**విశ్వదాభిరామ వినురవేమ**

నయ వినయులకి పరిస్థితి అర్థమైంది. వారు తండ్రితో, “అద్దంలో చిన్నదిగా కనబడే కొండ – అద్దానికి దగ్గిర్లో లేకపోతేనే పెద్దదిగా అనిపిస్తుంది. కొండంత అవడానికి మేము ఇల్లు వదిలి వెళ్లిపోతాం. మరికొన్ని వేమన మంత్రాలు చెప్పు. జీవితాన్ని అర్థం చేసుకుందుకూ, కర్తవ్యాన్ని బోధించడానికీ పనికొస్తాయి” అన్నారు.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1389**

* * *